సూర్య www.suryaa.com
18 వ వసంతంలోకి ...
మంగళవారం 25 మార్చి 2025 పేజీలు 05
ఆదిలాబాద్ నేటి దినపత్రిక సూర్య www.suryaa.com
☆ మంచిర్యాల ★ నిర్మల్ ☆ కొమురం భీం ఆసిఫాబాద్





ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారం పై

# ప్రత్యేక చర్యలు

**- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

మంచిర్యాల ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్ : ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తుల పరిష్కారంపై సంబంధిత అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్‌లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాసరావుతో కలిసి అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు.మందమర్రి మండలం ఊరు రామకృష్ణాపూర్కు చెందిన మెంగని శ్రీనివాస్ మందమర్రి శివారులో తనకు గల భూమిని కొందరు అక్రమంగా తనకు తెలియకుండా పట్టా చేయించుకున్నారని, ఈ విషయమై న్యాయస్థానంలో కేసు కొనసాగుతున్నందున ఇట్టి భూమిపై ఎలాంటి లావాదేవీలు,పట్టా మార్పులు జరగకుండా బ్లాక్ చేయగలరని కోరుతూ దరఖాస్తు అందజేశారు. మంచిర్యాల పట్టణానికి చెందిన కత్తెరమల్ల లింగమూర్తి తన తాతల నుండి వస్తున్న పట్టా భూమిలో కొంత భాగాన్ని అమ్ముకుందామంటే రిజిస్ట్రేషన్ అవ్వడం లేదని, ఈ విషయమై తనకు న్యాయం చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. నెన్నెల మండల కేంద్రానికి చెందిన నాగపురి శంకర్ తనకు గల భూమి ధరణి ద్వారా ప్రాణహిత– చేవెళ్ల పథకంలో భాగంగా తప్పిదంగా నోటిఫై చేశారని, తాను ఎలాంటి అవార్డు అమౌంటు, ఇతర లాభం పొందలేదని, ఇట్టి భూమిని సవరించి పహాణి మంజూరు చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. భీమిని మండలం చిన్నగుడిపేట గ్రామానికి చెందిన పెసరి మల్లేష్ కుటుంబంలో పంపకాలు జరుగగా తనకు వచ్చిన వాటా భూమి వివరాలు తన పేరిట ఆన్లైన్లో నమోదు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. ( మిగితా.... 2లో )

ఎల్ ఆర్ ఎస్ రుసుము చెల్లింపులపై

# విస్తృత ప్రచారం నిర్వహించాలి

**- జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే**

**ఆసిఫాబాదు ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్ :** లే అవుట్ భూముల క్రమబద్ధీకరణలో భాగంగా ఎల్.ఆర్.ఎస్.రుసుము చెల్లింపులపై ప్రజలందరికీ తెలిసే విధంగా విస్తృత ప్రచారం నిర్వహించాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. సోమవారం జిల్లాలోని వాంకిడి మండల కేంద్రంలో గల గ్రామపంచాయతీ కార్యాలయంలో లే అవుట్ ప్లాట్ల క్రమబద్ధీకరణ పథకంలో ఎల్ ఆర్ ఎస్ –2020లో భాగంగా దరఖాస్తు చేసుకున్న వారిలో అర్హులైన లబ్ధిదారులు ఈ నెల 31వ తేదీలోగా రుసుము చెల్లించేలా చర్యలు తీసుకోవాలని అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎల్ ఆర్ ఎస్ రుసుము ఈ నెల 31వ తేదీలోగా 100 శాతం చెల్లించిన వారికి 25 శాతం రుసుము మినహాయింపు ఉందని,ఈ విషయంపై ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. ప్రతి దరఖాస్తుదారుడికి సమాచారం అందించాలని, రుసుము చెల్లించిన వారికి ఉత్తర్వులు జారీ చేయాలని తెలిపారు. ఇంటి పన్నులు 100 శాతం వసూలు చేయాలని, గ్రామపంచాయతీలలో పారిశుద్ధ్య పనులు ఎప్పటికప్పుడు చేపట్టాలని, గ్రామమంతా పరిశుభ్రంగా ఉంచాలని తెలిపారు. వేసవిలో ప్రజలకు త్రాగునీటికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని తెలిపారు. అనంతరం వాంకిడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి వార్డులు, సిబ్బంది హాజరు రిజిస్టరు పరిశీలించి ముందస్తు అనుమతి



లేకుండా విధులకు గైర్హాజరు అయిన హెడ్ నర్స్ కు షోకాజ్ నోటీసులు జారీచేయాలని అధికారులను ఆదేశించారు. వ్యాక్సినేషన్ సెంటర్‌ను తనిఖీ చేసి పిల్లలకు క్రమం తప్పకుండా వ్యాక్సినేషన్ అందించాలని, గర్భిణీలకు ప్రతి నెల పరీక్షలు సక్రమంగా చేయాలని తెలిపారు. ( మిగితా.... 2లో )



ప్రజావాణిలో

# 99 దరఖాస్తులు

**ఆదిలాబాద్ మార్చ్ 24,సూర్య మేజర్ న్యూస్**

ప్రజాఫిర్యాదులలో భాగంగా కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన ప్రజావాణిలో వివిధ మండలాల నుండి వచ్చిన దరఖాస్తుదారుల నుండి జిల్లా పాలనాధికారి రాజర్షి షా అదనపు కలెక్టర్ శ్యామలాదేవి దరఖాస్తులను స్వీకరించారు. వివిధ రకాల సమస్యల పై అర్జీలను కలెక్టర్‌కు అర్జీదారులు విన్నవించుకున్నారు. అర్జీదారుల సమస్యలను ఎంతో ఓపికగా వింటూ పరిష్కార దిశగా సంబంధిత అధికారులు సమస్యల పై స్పందిస్తూ దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి , వెంటనే పరిష్కారమయ్యేది,కానిది తెలియజేయాలని, కార్యాలయాల చుట్టూ తిరగకుండా అర్జీదారుని సమస్య పై అవగాహన కల్పించాలన్నారు. ఈ సందర్భంగా ఆయా శాఖలకు సంబంధించి 99 దరఖాస్తులు వచ్చాయని, శాఖల అధికారులకు అందిస్తూ దరఖాస్తుదారుని సమస్యను బట్టి తక్షణమే పరిష్కరించాలని ఆన్నారు. ఇందులోలో రెవెన్యు డివిజనల్ అధికారి వినోద్ కుమార్, జిల్లా అధికారులు,రెవెన్యు తదితరులు పాల్గొన్నారు.



ప్రజల సమస్యలను త్వరితగతిన

# పరిష్కరించాలి


**- జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**

**నిర్మల్ ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్**

ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణిలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి కలెక్టర్ దరఖాస్తులను స్వీకరించారు. రైతు రుణమాఫీ, విద్య, వైద్యం, వ్యవసాయం, పింఛన్లు, ధరణి, భూ సమస్యలు, డబుల్ బెడ్ రూమ్, రైతు రుణమాఫీ తదితర సమస్యలను పరిష్కరించాలని ప్రజలు తమ అర్జీలను సమర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజావాణి దరఖాస్తులను నిర్ణిత గడువులోగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. శాఖల వారీగా ఇప్పటివరకు పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పర్యవేక్షించి పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. శాఖల వారీగా అధికారులందరూ సమయానికి ప్రజావాణికి హాజరుకావాలని ఆదేశించారు. ప్రజావాణి రిజిస్టర్ ను ఎప్పటికప్పుడు అప్డేట్ చేయాలన్నారు. ఏప్రిల్ 1 నుంచి రేషన్ దుకాణాల ద్వారా రేషన్ కార్డులు కలిగి ఉన్న ప్రజలందరికీ సన్నబియ్యం పంపిణీ చేయడానికి ఏర్పాట్లను పూర్తి చేయాలని పౌరసరఫరాల అధికారులను ఆదేశించారు. ప్రజలకు త్రాగునీటి సమస్య లేకుండా చూడాలన్నారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో చలివేంద్రాలను ఏర్పాటు చేయాలన్నారు. పదవ తరగతి పరీక్షల కేంద్రాలను ప్రత్యేక అధికారులు తనిఖీలు చేయాలని, ఎప్పటికప్పుడు గ్రామాలను సందర్శిస్తూ, నర్సరీలో పెంచుతున్న మొక్కలను పరిశీలించాలన్నారు. గ్రామాల్లో జరుగుతున్న ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు.

**టెలిఫోన్ ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా అర్జీలను స్వీకరించిన జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.**

అధిక ఉష్ణోగ్రతల కారణంగా, జిల్లాలోని



మారుమూల ప్రాంతాల ప్రజల సహాయార్థం టెలిఫోన్ ప్రజావాణి కార్యక్రమాన్ని సోమవారం ఉదయం 10:30 నుంచి 11 గంటల వరకు నిర్వహించారు. జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ పలు ప్రాంతాల నుంచి ప్రజల అర్జీలను ఫోన్ ద్వారా స్వీకరించారు. ప్రజల సమస్యలను విని, వాటిని నమోదు చేసుకొని, సంబంధిత అధికారులకు ఆయా సమస్యల పరిష్కారం కొరకు ఆదేశాలు జారీ చేశారు. కాగా సోమవారం టెలిఫోన్ ప్రజావాణి ద్వారా 8 మంది దరఖాస్తుదారులు వివిధ ప్రాంతాలనుండి తమ అర్జీలను సమర్పించారు. దరఖాస్తు వివరాలను వాట్సప్ ద్వారా స్వీకరించి. ప్రజావాణిలో సమస్య నమోదుకు సంబంధించి రసీదును సంబంధిత వ్యక్తులకు వాట్సప్ ద్వారా అందించారు. దూరప్రాంత ప్రజల సహాయార్థం టెలిఫోన్ ప్రజావాణి కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినందుకు పలువురు టెలిఫోన్ ప్రజావాణి అర్జి దారులు కలెక్టర్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ ప్రజావాణి లో అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, ఆర్డిఓ రత్నకళ్యాణి, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారంపై ప్రత్యేక చర్యలు- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

మొదటి పేజీ తరువాయి...

కన్నెపల్లి మండలం సాలిగాం గ్రామానికి చెందిన నల్లగొండ వెంకటి తన భూమి పాల్వాయి ప్రాజెక్టు 'సాలిగాం' ఎర్రవాగు లింకు కాలువలో కోల్పోయానని, ఇట్టి భూమికి నష్టపరిహారం ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. భీమిని మండలం చిన్నతిమ్మాపూర్ గ్రామానికి చెందిన పగిడి కవిత తాను గతంలో అంగన్వాడీ స్కూల్ టీచర్ , ఆయాగా పని చేయడంతో పాటు ప్రభుత్వం చేపట్టిన సర్వే ప్రక్రియలో రిపోర్టులు రాశానని, తనకు ఉపాధి కల్పించి తన కుటుంబాన్ని ఆదుకోవాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. తెలంగాణ దివ్యాంగుల ఐక్యవేదిక ప్రతినిధి నగురారపు సుమన్ తన దరఖాస్తులో ప్రభుత్వం తలపెట్టిన ఇందిరమ్మ ఇండ్లను ప్రతి దివ్యాంగుడికి కేటాయించాలని, 40 శాతం వైకల్యం కలిగిన దివ్యాంగులకు అంత్యోదయ రేషన్ కార్డు జారీ చేయాలని, రాజీవ్ యువ వికాసం పథకంలో దివ్యాంగులు దరఖాస్తు చేసుకునేలా అవకాశం కల్పించాలని, ఇచ్చిన హామీ మేరకు పింఛన్ పెంచాలని, సదరం శిబిరాలలో స్లాట్లను 100కు పెంచాలని కోరారు. భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా ప్రతినిధి మాధవరపు వెంకటరమణరావు జిల్లాలో ఇటీవల కురిసిన



అకాల వర్షానికి నష్టపోయిన మొక్కజొన్న, వరి రైతులకు నష్టపరిహారం అందించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. మంచిర్యాల పట్టణానికి చెందిన దాసరి సృజన తనకు లక్సెట్టిపేటలో రెండు పడక గదుల ఇల్లు వచ్చిందని, సంవత్సరాలుగా కిరాయి ఉంటున్న తమకు ఇల్లు ఇప్పించి ఆదుకోవాలని కోరుతూ అర్జీ సమర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. జిల్లాలో భూ సమస్యల పరిష్కారం కొరకు ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎల్ ఆర్ ఎస్ రుసుము చెల్లింపులపై

# విస్తృత ప్రచారం నిర్వహించాలి

### - జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే

**మొదటి పేజీ తరువాయి...**

మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయ ఆవరణలో చేపట్టిన ఇందిరమ్మ నమూనా నీటి నిర్మాణ పనులను వేగవంతం చేసి నిర్ణయిత గడువులోగా పూర్తి చేసే విధంగా అధికారులు పర్యవేక్షించాలని తెలిపారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కొనసాగుతున్న 10వ తరగతి వార్షిక పరీక్షల కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. పరీక్షలు ప్రశాంతంగా జరిగేందుకు అధికారులు సమన్వయంతో పని చేయాలని, 100 శాతం విద్యార్థుల హాజరు ఉందని తెలిపారు. పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా త్రాగునీరు, విద్యుత్ సరఫరా, మూత్రశాలలు, పారిశుద్ధ్య ఏర్పాట్లతో పాటు అత్యవసర సేవల నిమిత్తం వైద్య సిబ్బందిని నియమించి అవసరమైన మందులు, ఓ. ఆర్. ఎస్. ప్యాకెట్లను అందుబాటులో ఉంచాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల తహసిల్దార్ రియాజ్ అలీ, మండల పరిషత్ అభివృద్ధి అధికారి ప్రవీణ్ కుమార్, వైద్య సిబ్బంది, ఇంజనీర్లు, ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## కన్నెపల్లి పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన పోలీస్

# కమిషనర్ అంబర్ కిషోర్ ఝా

**బెల్లంపల్లి, మార్చి 24, సూర్య మేజర్ న్యూస్:**

మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి నియోజకవర్గంలోని కన్నెపల్లి పోలీస్ స్టేషన్ ను సోమవారం రోజున రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా సందర్శించారు. పోలీస్ స్టేషన్ కు చేరుకున్న పోలీస్ కమిషనర్ ముందుగా స్టేషన్ పరిసరాలను పరిశీలించి, సిబ్బందితో మాట్లాడారు. అనంతరం పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామాలు, శాంతి



భద్రతలకు సంబంధించి ఎలాంటి ఫిర్యాదులు వస్తున్నాయని అడిగి తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్ లో పనిచేస్తున్న సిబ్బంది వివరాలను సిపి ఎస్సై గంగారామ్ ను అడిగి తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్ ఆవరణలో ఏర్పాటుచేసిన మావోయిస్టుల వివరాలు, పోస్టర్లను పరిశీలించి వారి గురించి సిబ్బందిని అడిగారు. అనంతరం నూతనంగా నిర్మిస్తున్న కన్నెపల్లి పోలీస్ స్టేషన్ భవనాన్ని పరిశీలించి, జరుగుతున్న పనుల గురించి అడిగి తెలుసుకున్నారు. పోలీస్ కమిషనర్ వెంట స్పెషల్ బ్రాంచ్ ఏసిపి రాఘవేంద్రరావు, ఎన్ ఐ బి ఇన్స్పెక్టర్ కరుణాకర్, ఎస్సై గంగారం ఉన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి

### - జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే

**ఆసిఫాబాద్ ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్ :**

ప్రజావాణి కార్యక్రమంలో వివిధ సమస్యలపై అందిన దరఖాస్తులను సంబంధిత అధికారులు సమన్వయంతో త్వరితగతిన పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశం మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) డేవిడ్, ఆసిఫాబాద్



రాజస్వ మండల అధికారి లోకేశ్వర్ రావులతో కలిసి అర్జిదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. జిల్లాలోని కాగజ్ నగర్ మండలం వంజరి గ్రామానికి చెందిన డోంగ్రి లింగయ్య తన పట్టా భూమి నుండి రైల్వే లైను వెళ్ళినందున భూమి నష్టపరిహారం ఇప్పించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. మంచిర్యాల జిల్లా కోటపల్లి మండలం రావులపల్లి గ్రామానికి చెందిన సోదారి సమ్మయ్య తన కూతురు సిర్పూర్- టి మండల కేంద్రంలోని గురుకుల పాఠశాలలో 9వ తరగతి చదువుతూ మరణించినందున తనకు న్యాయం చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. చింతల మానేపల్లి మండలం రవీంద్ర నగర్ కు చెందిన అజిత్ మేస్త్రి తాను జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం క్రింద పశువుల పాక నిర్మించానని, 5 నెలలు గడుస్తున్నప్పటికీ బిల్లులు రాక ఇబ్బందులు పడుతున్నానని, బిల్లులు మంజూరు చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. కౌటాల మండలం బాదంపల్లి గ్రామానికి చెందిన కొండగుర్ల రాజ్ కుమార్ తాను దళిత బంధు పథకం క్రింద రైస్ మిల్లు నిర్మించుకున్నానని, విద్యుత్ సౌకర్యం



కల్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. కెరమెరి మండలం కేస్లాగూడ గ్రామానికి చెందిన సిడాం గోదావరి తాను ప్రధానమంత్రి విశ్వకర్మ పథకంలో గోల్డ్ స్మిత్ గా శిక్షణ పూర్తి చేశానని, రుణ సౌకర్యం కల్పించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. ఆసిఫాబాద్ మున్సిపాలిటీలోని 9వ వార్డుకు చెందిన పలువురు తమ వార్డులో మురుగు కాలువలు లేనందున ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారుల సమన్వయంతో పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, దరఖాస్తుదారులు పాల్గొన్నారు.

## జిల్లాలో క్షయ వ్యాధి నిర్మూలనకు

# పటిష్టమైన చర్యలు

### - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల,సూర్య మేజర్ న్యూస్ :**

జిల్లాలో క్షయ వ్యాధి నిర్మూలనకు పటిష్టమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో ప్రపంచ క్షయ వ్యాధి నిర్మూలన దినోత్సవాన్ని పురస్కరించుకొని మంచిర్యాల ఆర్.డి.ఓ. శ్రీనివాస్ రావు, జిల్లా వైద్య-ఆరోగ్యశాఖ అధికారి డా. హరీశ్రరాజ్, జిల్లా సంక్షేమాధికారి రౌఫ్ ఖాన్, జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్రావు,షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి అధికారి రవీందర్రెడ్డి, జిల్లా గ్రామీణాభివృద్ధి కిషన్, జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి పురుషోత్తం నాయక్, లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ తిరుపతిలతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్




మాట్లాడుతూ ప్రపంచ జాతీయ క్షయ నిర్మూలన దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లాలో అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో ర్యాలీలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ సంవత్సరం " అవును మనం టి.బి.ని అంతం చేద్దాం " అనే నినాదంతో అవగాహన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని, క్షయ వ్యాధికి కారణమయ్యే మైక్రో బ్యాక్టీరియా ట్యుబర్కోసిస్ను ఈ రోజున కనుగొనడం జరిగిందని తెలిపారు. జిల్లాలో 5 ట్రీట్మెంట్ యూనిట్లను మంచిర్యాల, బెల్లంపల్లి, లక్షెట్టిపేట, మందమర్రి, చెన్నూర్లలో ఏర్పాటు చేయడం జరిగిందని, జిల్లాలో ఇప్పటి వరకు 1 వేయి 278 కేసులను గుర్తించి 871 మందికి మందులు పంపిణీ చేయడం జరుగుతుందని, క్షయ వ్యాధిగ్రస్తులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా నెల 1000 రూపాయల చొప్పున పౌష్టికాహారం కోసం నిక్షయ్ పోషణ్ యోజన క్రింద ఆర్థిక సహాయం అందించడం జరుగుతుందని, ఇప్పటి వరకు జిల్లాలో 671 మందికి సదుపాయం కల్పించడం జరిగిందని తెలిపారు. ప్రధానమంత్రి టి.బి. ముక్త్ భారత్ పథకంలో భాగంగా జిల్లాలోని 7 టి.బి. ముక్త్ గ్రామపంచాయతీలను నిర్ణయించడం జరిగిందని, ఇందులో చెన్నూర్ మండలం పొక్కూర్, కాసిపేట మండలం పల్లంగూడ, వేమనపల్లి మండలం సుంపుటం, జైపూర్ మండలం నర్వ, హాజీపూర్ మండలం పడ్తనపల్లి, భీమిని మండలం వీగాం, జన్నారం మండలం కిష్టాపూర్ గ్రామపంచాయతీలు ఉన్నాయని తెలిపారు. జిల్లాలో 10 మంది టి.బి. వ్యాధిగ్రస్తులకు హిందూ సేవక్ సమాజ్-మంచిర్యాల, పెన్నిధి వాలంటరీ ఆర్గనైజేషన్ స్వచ్ఛంద సంస్థల సహకారంతో పౌష్టికాహార కిట్లను అందించడం జరిగిందని తెలిపారు. జిల్లాలోని అన్ని ఆరోగ్య కేంద్రాలలో క్షయ వ్యాధి నివారణకు చర్యలు తీసుకోవాలని, వ్యాధిగ్రస్తులను గుర్తించాలని, తరువాత సకాలంలో మందులు తీసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అనంతరం క్షయవ్యాధి నిర్మూలనపై అందరిచే ప్రతిజ్ఞ చేయించారు. క్షయ వ్యాధి నివారణలో ఉత్తమ సేవలు అందించిన 22 మంది వైద్యులు, సిబ్బంది, ఆశా కార్యకర్తలు, పంచాయతీ కార్యదర్శులకు అవార్డులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్. ఎం.ఓ.లు భీష్మ, శ్రీధర్, ప్రోగ్రామ్ అధికారి సుధాకర్నాయక్, ఉప జిల్లా వైద్యాధికారి డా. ఎస్. అనిత, డా. సీతారామరాజు, డా. ప్రసాద్, డా. కోటేశ్వర్రావు, డా. అనిల్, డా. హరిశ్చంద్రారెడ్డి, టి.బి. సమన్వయకర్త సురేందర్, డి.పి.ఓ. ప్రశాంతి, మాస్ మీడియా అధికారి వెంకటేశ్వర్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వడదెబ్బ నుండి కాపాడుకోవాలి

**- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**



**మంచిర్యాల ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్ :**

వేసవిలో అధిక ఉష్ణోగ్రత కారణంగా గురయ్యే వడదెబ్బ నుండి కాపాడుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన జిల్లా టాస్క్ ఫోర్స్ సమావేశంలో మంచిర్యాల ఆర్.డి.ఓ. శ్రీనివాస్రావు, జిల్లా వైద్య-ఆరోగ్యశాఖ అధికారి డా? హరీష్రజ్, జిల్లా సంక్షేమాధికారి రౌఫ్ ఖాన్, జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్రావు, షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి అధికారి రవీందర్ రెడ్డి, జిల్లా గ్రామీణాభివృద్ధి కిషన్, జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి పురుషోత్తం నాయక్, లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ తిరుపతి లతో కలిసి వడదెబ్బ నివారణపై తీసుకోవలసిన చర్యలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వేసవిలో వడదెబ్బ నుండి కాపాడుకునేందుకు ప్రజలు పాటించవలసిన జాగ్రత్తలు, వడదెబ్బకు గురైన వారిని రక్షించేందుకు తీసుకోవలసిన చర్యలపై ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. వడదెబ్బ నుండి కాపాడుకునేందుకు ప్రతి ఒక్కరు వ్యక్తిగత జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. జిల్లాలోని ఆరోగ్య, ఆశా కార్యకర్తలు, అనుబంధ శాఖల సిబ్బంది, ఐ.సి.డి.ఎస్. సిబ్బంది, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు వడదెబ్బ నుండి కాపాడుకునేందుకు తీసుకోవలసిన చర్యలపై ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. వడదెబ్బకు గురైన వారికి తీవ్రమైన శరీరక ఉష్ణోగ్రత, తలనొప్పి, నాడి వేగంగా కొట్టుకోవడం, నాలుక ఎండిపోవడం, శరీరంలో నీటి శాతం కోల్పోవడం, మూత్రం పసుపు రంగులో ఉండి మంట రావడం, పాక్షికంగా /పూర్తిగా రోగి అపస్మారక స్థితికి చేరుకోవడం జరుగుతుందని తెలిపారు. వడదెబ్బ తగలకుండా చల్లని నీడ ప్రదేశంలో ఉండాలని, ఉష్ణోగ్రత అతిగా ఉన్నప్పుడు గొడుగు ఉపయోగించాలని, తెల్లని వదులు దుస్తులు ధరించాలని, తలపై టోపీ /రుమాలు ధరించాలని, ఎండలో తేలికైన పనులు చేయాలని, ఉప్పు కలిపిన మజ్జిగ / నీరు త్రాగాలని, ఓ.ఆర్.ఎస్. సేవించాలని తెలిపారు. వడదెబ్బకు గురైన వ్యక్తికి దుస్తులు వదులుగా ఉండేలా చేయాలని, ప్రాథమిక చికిత్స అందించి వెంటనే సమీప ఆసుపత్రికి తరలించాలని తెలిపారు. ఎండలో తిరుగకూడదని, ముదురు రంగు, పాలిస్టర్, బిగుతు దుస్తులు ధరించకూడదని, మత్తు పానీయలు, కూల్డ్రింక్స్ సేవించకూడదని తెలిపారు. జిల్లాలో 74 వేల 350 ఓ. ఆర్.ఎస్. ప్యాకెట్లు ఉన్నాయని, అన్ని ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఉప కేంద్రాలలో, ఆశ కార్యకర్తల వద్ద అందుబాటులో ఉన్నాయని తెలిపారు. జిల్లాలోని 17 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, 4 పట్టణ ఆరోగ్య కేంద్రాలు, 100 ఆయుష్మాన్ ఆరోగ్య ఉప కేంద్రాలు, 650 మంది ఆశా కార్యకర్తల ద్వారా అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ప్రతి మండలంలో, ఆరోగ్య కేంద్రంలో ఎపిడమిక్ సెల్ ఏర్పాటు చేయడం జరిగిందని, మండలాల వారిగా త్రిసభ్య కమిటీ ఏర్పాటు చేయడం జరిగిందని, ఇందులో వైద్యాధికారి, ఎస్.ఐ., తహశిల్దార్ సభ్యులుగా ఉంటారని, వడదెబ్బ కేసుల వివరాలు, మరణాలను ధృవీకరిస్తారని తెలిపారు. జిల్లాలోని రైల్వేస్టేషన్లు, బస్ స్టేషన్లు, ఉపాధిహామీ పథకం పని ప్రదేశాలలో,చౌకధరల దుకాణాలు,జిల్లాలో గుర్తించబడిన 40 ఇటుకబట్టీలు, నిర్మాణ ప్రాంతాలలో,సింగరేణి గనులలో ఓ. ఆర్.ఎస్. అందుబాటులో ఉంటాయని తెలిపారు. జిల్లాలో ఎన్.సి.డి. నోడల్ అధికారిగా డా? ప్రసాద్ ను నియమించడం జరిగిందని, రోజువారిగా ఉష్ణోగ్రతలను పరిశీలించి, ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. కార్మిక శాఖ ఆధ్వర్యంలో పరిశ్రమలు, నిర్మాణ సంస్థల ప్రదేశాలలో వడదెబ్బ నివారణపై అవగాహన కల్పించాలని, జిల్లా సంక్షేమశాఖ ఆధ్వర్యంలో అంగన్వాడీలు, సీనియర్ సిటిజన్లు, ట్రాన్స్ జెండర్లు మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యుల ద్వారా ప్రజలకు వివరించాలని తెలిపారు. వ్యవసాయ క్షేత్రాలలో పని చేసే సమయాలపై కార్యచరణ రూపొందించి వడదెబ్బ నుండి కాపాడుకోవడంలో రైతులు, కూలీలకు అవగాహన కల్పించాలని తెలిపారు. మున్సిపల్ కార్యాలయాలు, షాపింగ్ మాల్స్, ప్రధాన కూడళ్ళ వద్ద ఉష్ణోగ్రత తెలిసేలా ప్రదర్శించాలని, మిషన్ భగీరథ ద్వారా అంతరాయం లేకుండా ప్రజలకు త్రాగునీరు అందించేలా నిరంతరం పర్యవేక్షించాలని, విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. వేసవిలో అటవీ, అగ్నిమాపక శాఖ అధికారులు సమన్వయంతో ఎలాంటి అగ్ని ప్రమాదాలు జరుగకుండా ముందస్తు చర్యలతో సిద్ధంగా ఉండాలని తెలిపారు. అనంతరం వడదెబ్బ నివారణసంబంధితగోడప్రతులను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఉప జిల్లా వైద్యాధికారులు డా. సుధాకర్నాయక్,డా.ఎస్. అనిత, డా. సీతారామరాజు, డా. అనిల్, ఎపిడమలిస్ట్ సుమన్, జిల్లా మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గుడుంబా స్థావరాలపై ఎక్సైజ్ అధికారుల దాడులు

**బెజ్జూర్,మార్చి 24, సూర్య మేజర్ న్యూస్:**

బెజ్జూర్ మండలంలోని లంబడిగూడ,ముంజంపల్లి, బారెగూడ గ్రామాల్లో గుడుంబా స్థావరాలపై సోమవారం ఎక్సైజ్ అధికారులు



దాడులు నిర్వహించారు.ఈ దాడుల్లో 25 లీటర్ల గుడుంబా స్వాధీనం చేసుకొని,200 లీటర్ల బెల్లం పానకాన్ని ధ్వంసం చేశారు.అంతేకాకుండా ఐదుగురిపై కేసులు నమోదు చేసి,9 మంది పాత నేరస్తులను బెజ్జూర్ తహసిల్దార్ కార్యాలయంలో బైండోవర్ చేసినట్లు కాగజ్నగర్ ఎక్సైజ్ సిఐ రవి తెలిపారు.గ్రామాల్లో గుడుంబా తయారుచేసినా,అమ్మినా, సరఫరా చేసినా చట్టరీత్యా కఠిన చర్యలు తప్పవని వారు హెచ్చరించారు.ఈ దాడుల్లో ఎక్సైజ్ ఎస్ఐ సురేష్,సిబ్బంది పాల్గొన్నారు.

## జిల్లా ఎస్.పి.ని కలిసిన డిపోమేనేజర్ పండరి

**నిర్మల్ మార్చి 24, సూర్య మేజర్ న్యూస్**



నూతనంగా బాధ్యతలు చేపట్టిన నిర్మల్ డిపో మేనేజర్ కే.పండరి సోమవారం జిల్లా పోలీస్ ఎస్.పి.జానకి షర్మిలను పుష్పగుచ్చం ఇచ్చి మర్యాద పూర్వకంగా కలిసారు.నిర్మల్ బస్టాండ్ ఇన్ గేట్ ఔట్ గేట్ లలో ఆటో వారు విచ్చల విడిగా వ్యవరిస్తూ ప్రయాణికుల రాక పోకలకు ఇబ్బంది కలిపిస్తున్నారని చర్యలు తీసుకోవాలని డిపోమేనేజర్ కోరారు. ఎస్.పి.జానకి షర్మిల సానుకూలంగా స్పందించారు. ప్రత్యేక సిబ్బందిని నియమిస్తామని హామీ ఇచ్చారు.కార్యక్రమములో అసిస్టెంట్ మేనేజర్ ఐ. రాజశేఖర్ పాల్గొన్నారు.

## ప్రజలకు మంచి పోలీసు సేవలను అందించాలి

**- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**

**- జిల్లా పోలీసు అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన జిల్లా ఎస్పీ**

ఆదిలాబాద్, మర్చి 24, సూర్య మేజర్ న్యూస్ జిల్లాకు నూతనంగా విచ్చేసిన జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని పోలీస్ స్టేషన్ల ఇన్చార్జిలతో, సీఐలతో, డిఎస్పి లతో సిబ్బందితో సిబ్బంది ఇకనుండి తీసుకోవాల్సిన పాటించవలసిన పద్ధతులపై సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా పోలీసు సిబ్బంది ప్రజలతో మమేకంగా ఉంటూ సత్సంబంధాలను మెరుగుపరచుకోవాలని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న అసాంఘిక కార్యకలాపాలను పూర్తిగా రూపుమాపాలని ఆదేశించారు. జిల్లాలో మాదకద్రవేయులు పూర్తిగా రూపుమాపాలని వారిని అరికట్టే దిశగా ప్రతి ఒక్క పోలీసు సిబ్బంది కృషి చేయాలని తెలిపారు. పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి ప్రతి ఒక్కరికి క్రమశిక్షణ తప్పనిసరి అని అన్నారు. సిబ్బంది ప్రతి ఒక్కరు అవినీతికి దూరంగా ఉంటూ, నిజాయితీగా ప్రజలకు సేవలందించాలని తెలిపారు. నూతన పోలీసు సిబ్బంది అందరు తమ తమ పోలీస్ స్టేషన్ల పరిధిలో ఉండే విధంగా చూసుకోవాలని అదేవిధంగా సిబ్బంది అందరికీ అన్ని విధులకు పూర్తి పరిజ్ఞానాన్ని కల్పించి చైతన్య పరచాలని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా సిసిటీవీ కెమెరాల ఏర్పాటను ప్రజలకు వివరించి ప్రతి గ్రామంలో ప్రజలు సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేసే విధంగా చైతన్యపరచాలన్నారు. ఎస్సైలు, సీఐలు పోలీసు మీకోసం కార్యక్రమంలో భాగంగా తమ పరిధిలో ఉన్న ప్రతి గ్రామాన్ని సందర్శిస్తూ ప్రజలకు ఉన్న సమస్యలపై, సైబర్ క్రైమ్, చైల్డ్ మ్యారేజ్, మూఢనమ్మకాలు, డయల్ హండ్రెడ్ పై అవగాహన కల్పించి చైతన్యపరచాలని తెలిపారు. విలేజ్ పోలీస్ విధానాన్ని తిరిగి పున ప్రారంభించిన ప్రతిష్టంగా నిర్వహించాలని తెలిపారు. షీ టీం బృందాన్ని ప్రతి గ్రామాన్ని సందర్శిస్తూ మహిళలపై ఉన్న ప్రత్యేక సమస్యలను తెలుసుకుంటూ పరిష్కరించే దిశగా కృషి చేయాలన్నారు. జిల్లా వ్యాప్తంగా నాకబంద్ నిర్వహిస్తూ అక్రమ కార్యక్రమాలను, దొంగ వాహనాలను గుర్తిస్తూ నిర్వహించాలన్నారు. కోర్టు డ్యూటీ అధికారులను ప్రతిరోజు సమీక్షిస్తూ నేరస్థులకు కఠినమైన శిక్షలు పడే



విధంగా కృషి చేయాలన్నారు. జిల్లా వ్యాప్తంగా బహిరంగ మద్యం సేవించడం జరగకుండా చూడాలన్నారు. నిరంతరం డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహిస్తూ ప్రమాదాలను అరికడుతూ ఉండాలన్నారు.కలప అక్రమ రవాణా, ప్రభుత్వ రాయితీ బియ్యం అక్రమంగా తరలించకుండా చూడాలన్నారు. వ్యభిచారం, గంజాయి, మటక, పేకాట ఇలాంటి అసాంఘిక కార్యకలాపాలు నిర్వహించకుండా చూడాలి. ప్రతి పోలీస్ స్టేషన్లో బ్లూ కోర్ట్ విధులు, రిసెప్షన్ డ్యూటీ, కోర్టు డ్యూటీ అధికారులు కీలకంగా వ్యవహరిస్తూ ప్రజలకు సత్వర న్యాయం అందించే విధంగా కృషి చేయాలి. ఈ కార్యక్రమంలో ఉట్నూర్ ఎఎస్పి కాజల్ సింగ్ ఐపీఎస్, డీఎస్పీలు పోతారం శ్రీనివాస్, ఎల్ జీవన్ రెడ్డి, సి హెచ్ నాగేందర్, సిఐలు, ఎస్హెచ్వోలు ఆర్ఐలు, ఎన్ఐబి, డిసిఆర్బి, ఐటి కోర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అనాధ అక్కాచెల్లెళ్ళ కొరకు నూతన గృహాన్ని ప్రారంభించిన జిల్లా ఎస్పీ

**కాగజ్నగర్ ,సూర్య మేజర్ న్యూస్**

అనాధలుగా మారినా ఇద్దరు అక్కాచెల్లెళ్ళకు ఎస్.ఆర్.ఎస్.యూత్ వెల్ఫేర్ సొసైటి సహకారంతో పోలీసులు మికోసంలో బాగంగా అక్కా చెల్లెళ్ళకు ఇంటిని నిర్మించారు.ఎస్ ఆర్ ఎస్యూత్ సహకారంతో పోలీసులు మీకోసం లో బాగంగా నిర్మించిన ఇల్లును జిల్లా ఎస్పీ డివి శ్రీనివాస్ రావు ప్రారంభించారు.కొమురంభీమ్ ఆసిఫాబాద్ జిల్లా కౌటాల మండలం బోధంపల్లి గ్రామానికి చెందిన రామిల్ల లక్ష్మి, రామిళ్ళ శ్యామల అనే అక్కాచెల్లెళ్ళు ఎవరులేని అనాధలుగా మిగిలి,చాలా కష్టాలు పడుతున్నారు.తల్లిదండ్రులు రామిళ్ల శంకర్, దుర్గక్క 14 సంవత్సరాల క్రితం మరణించారు. రామిళ్ళ శ్యామల గత ఆరు సంవత్సరాల క్రితమే పక్షవాతం రావడంతో కాళ్ళూ చేతులు పనిచేయకపోవడమే కాక తన మానసిక స్థితి సైతం క్షీణించడంతో మాటలు రాక, మానసికంగా బాధపడుతుంది.ప్రస్తుతం వాళ్ళు నివాసం ఉండడానికి గూడు నీడ కూడా లేక నానా ఇబ్బందులూ పడుతున్నారు.ఈ విషయాన్ని తెలుసుకున్న ఎస్ ఆర్ ఎస్. యూత్ అధ్యక్షుడు గుర్లె శ్రీనివాస్ అనాధ మహిళల ఇంటి నిర్మాణం కొరకు దాతల సహకారం కోరుతూ సోషల్ మీడియాలో ప్రచారం చేశారు.దీంతో కౌటాల ఎస్ఐ మధుకర్ స్పందించారు.పోలీసులు మికోసంలో బాగంగా అనాధలైన ఇద్దరు అక్కా చెల్లెళ్ళకు ఎస్ ఆర్ ఎస్.యూత్ అధ్యక్షుడు శ్రీనివాస్ సహకారంతో మేమున్నామంటూ ముందుకు వచ్చారు. అనాదలైన ఇద్దరు అక్కా చెల్లెళ్ళకు ఒక లక్ష అరవై నాలుగు వేల రూపాయల ఖర్చుతో వారు నివాసం ఉండేందుకు నిర్మించిన ఇంటిని జిల్లా ఎస్పీ చేతుల మీదుగా ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీతో పాటు అడిషనల్ ఎస్పీ, కాగజ్ నగర్ డీఎస్పీ, సిఐలు ,ఎస్ఐలు, పోలిస్ సిబ్బంది పాల్గొన్నారు.





## బిజెపి ఎమ్మెల్యేలకు దమ్ముంటే ప్రదానితో మాట్లాడి విపత్తుగా ప్రకటింపచేయాలి:ఆరెస్పీ.

**కాగజ్ నగర్ ,సూర్య మేజర్ న్యూస్**

బిజెపి ఎమ్మెల్యేలకు దమ్ముంటే ప్రధానితో మాట్లాడాలి విపత్తుగా ప్రకటించాలని డిమాండ్ చేసినడా.ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్.ఇటీవల సంభవించిన అకాల వర్షం మరియు గాలి తుఫాన్ వల్ల రాష్ట్ర వ్యాప్తంగా వేల ఎకరాల పంట నష్టం జరిగిందని ,రైతులంతా తీవ్రమైన దుఃఖంలో ఉన్నారని,పంట కోల్పోయిన రైతులందరికి ఎకరానికి 50 వేల చొప్పున పంట నష్టం చెల్లించాలని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు డా.ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ డిమాండ్ చేశారు.ఈస్గాం ప్రాంతంలోని క్యాంప్ 7,8లో ప్రవీణ్ కుమార్ పర్యటించి పంటలు,శిథిలమైపోయిన ఇళ్లను బాధిత కుటుంబాలను కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పంట నష్టపోయినర్కైతులగెరించి ఇప్పటివరకు ఎలాంటి ప్రకటన చేయకపోవడం



రైతుల మీద. వారికున్న చున్నచూపుకు నిదర్శనమన్నారు. రైతులంటే రేవంత్ సర్కార్ కు చులకన భావం అని,స్థానిక బిజెపి ఎమ్మెల్యే వచ్చి ఫోటోలు దిగి వెళ్లారని ఎద్దేవా చేశారు. నిజంగా ఆయనకు రైతులపై ప్రేమ ఉంటే ప్రధానమంత్రి ఫసల్ భీమా యోజన కింద రైతులందరిని రిజిస్ట్రేషన్ చేయించి ఎందుకు సాయం చేయడం లేదన్నారు. అవసరమైతే తమ సొంత పార్టీ ప్రధాని మోడీనితో మాట్లాడి రైతులను ఆదుకోవాలని సూచించారు.నాలుగు రోజుల నుండి ఇక్కడి ప్రజలు బాధపడుతుంటే ఎందుకుఅసెంబ్లీలో మాట్లాడలేదని,ప్రభుత్వాన్ని ఎందుకు నిలదీయలేదని ఆయన అడిగారు. బెంగాలీ ప్రజల ఓట్లతో గెలిచిన హరీష్ బాబు, ఇపుడువారినిపట్టించుకోవడంలేదన్నారు.స్థానిక అధికారులతో మాట్లాడి ఎందుకు సర్వే చేయించడంలేదని నిలదీశారు.తుఫాన్ సంభవించి నాలుగు రోజులు గడిచినా ఇప్పటికీ చాలా గ్రామాలకు విద్యుత్ సరఫరా పునరుద్ధరణ జరగలేదని పేర్కొన్నారు. సరిపడ విద్యుత్ సిబ్బంది లేక విద్యుత్ సరఫరా ఆలస్యం అవుతుందని అనుమానం వ్యక్తం చేశారు. స్థానిక ఇంజనీర్ తో మాట్లాడి పనులు వేగవంతం చేయాలని కోరారు.ధ్వంసమైన ఇళ్లను సందర్శించి బాధితులతో మాట్లాడి అక్కడి పరిస్థితులు అడిగి తెలుసుకున్నారు. స్థానిక అధికారులు వెంటనే సర్వే నిర్వహించి బాధితులకు న్యాయం చేసేలా చర్యలు చేపట్టాలన్నారు. ఇళ్లు కోల్పోయిన వారికి ఇళ్లు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇందిరమ్మ ఇండ్ల పథకానికి అర్హులుగా ప్రకటించాలన్నారు.నష్టాన్ని లెక్కించి అవసరమైతే దీన్ని విపత్తుగా ప్రకటించి,ప్రత్యేక నిధులతో ఈ ప్రాంతాల అభివృద్ధికి రాష్ట్ర ముఖ్యమంత్రి నిర్ణయం తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## బీఎస్పీ నియోజకవర్గ అధ్యక్షుడుగా నారాయణ గౌడ్

**లక్షెట్టిపేట, మార్చి 24, సూర్య మేజర్ న్యూస్:**

బహుజన సమాజ్ పార్టీ (బీఎస్పీ) మంచిర్యాల నియోజకవర్గ అధ్యక్షుడుగా మోత్కూరి నారాయణ గౌడ్ ను సెంట్రల్ కమిటీ కో ఆర్డినేటర్ నసాని రాంచందర్, జోనల్ ఇంచార్జ్ కాదసి రవీందర్ ల సమక్షంలో బిఎస్పీ పార్టీ కండువా కప్పి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆదివారం పట్టణంలోని స్థానిక చార్వాక మీటింగ్ హాల్ నిర్వహించిన సమావేశంలో జాతీయ కమిటీ కో ఆర్డినేటర్ రాంజీ గౌతమ్ ఆదేశాలతో ఎన్నుకోన్నారు. ఈ సందర్భంగా సెంట్రల్ కో ఆర్డినేటర్ నాసాని రాంచందర్ మాట్లాడుతూ బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ బహుజన సమాజం కోసం పాటు పడే ఏకైక పార్టీ బిఎస్పీ పార్టీ మాత్రమే అన్నారు. బహుజనుల రాజ్యాధికారమే ధ్యేయమని అన్నారు.సమాజంలోని అన్ని వర్గాలను ఆదరించే ఏకైక పార్టీ బీ ఎస్పీ అని వివరించారు. అనంతరం నారాయణ గౌడ్ మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి తనకు ఇచ్చిన పదవికి తగిన న్యాయం చేస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆసిఫాబాద్ జిల్లా అధ్యక్షుడు భూక్యా రాజు, ఎలక్షన్ కమిటీ మెంబర్ సిరాజోద్దీన్, నాయకులు ముల్కల రాజేంద్ర ప్రసాద్, దాగం శ్రీనివాస్,జగన్,కిషన్ రావు,కృష్ణ చైతన్య, తుకారాం,హుస్సేన్, సుందిల్ల అశోక్,చెన్నూరి రాజు,తిప్పరపు రమేష్, విజేయందర్, మహేష్,రాజ్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## కుల బహిష్కరణ కేసులో ఆరుగురికి జైలు శిక్ష.

**నేరేడిగొండ, మార్చి 23 సూర్య మేజర్ న్యూస్ :**

మండలంలోని వడూరు గ్రామానికి చెందిన ఆరుగురికి కుల బోహిష్కరణ కేసులో కోర్టు నెలరోజులు శిక్ష విధించినట్లు పోలీసులు తెలిపారు. వడూరు గ్రామానికి చెందిన తీగల ఏడన్నను2019లో ఆస్తి వివాదంలో కుల పెద్దలు పంచాయతీ నిర్వహించి కుల బహిష్కరణ చేశారు. సోమవారం మార్చి 23న ఆరుగురికి 1. మాకునూరు రాములు, చాట్ల గంగయ్య, ఉప్పు పోశెట్టి, తీగల సంటెన్న, తీగల నవీన్ కుమార్, తీగల ప్రకాష్ కోర్టు నెలరోజులు శిక్ష. 500 రూపాయల జరిమాను విధించినట్లు ఎస్సై శ్రీకాంత్ తెలిపారు.

## ఉపాధి హామీ కూలీలకు పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలి-ముంజం ఆనంద్ కుమార్

**కాగజ్నగర్ ,సూర్య మేజర్ న్యూస్**

కాగజ్ నగర్ మండలంలోని నాగంపేట్ గ్రామంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కన్వీనర్ ముంజం ఆనంద్ కుమార్ ఉపాధి హామీ పనులను సోమవారం సందర్శించారు. కూలీల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఉపాధి కూలీలు మాట్లాడుతూ 6 వారాల నుంచి ఉపాధి కూలీ డబ్బులు రావడంలేదని. రోజుకు కూలీ 100-150 రూపాయలు మించి రావడం లేదని, పనిచేసే చోట టెంట్లు,మంచినీటి సౌకర్యం కల్పించడం లేదని,తట్టలు, పార పనిముట్లు అందించడం లేదని వ్యవసాయ కార్మిక సంఘం దృష్టికి తీసుకు వచ్చారు.ముంజం ఆనంద్ కుమార్ మాట్లాడుతూ ఉపాధి కూలీలకు రోజు 600/- రూపాయలు ఇవ్వాలని అన్నారు. ఎండలో సైతం పనులు చేస్తున్నప్పటికీ గిట్టుబాటు కూలీ ఇవ్వడం లేదని అన్నారు.కూలీ డబ్బులు పెండింగ్ లో పెట్టడం సరైనది కాదని అన్నారు. లీఫీల్డ్ అసిస్టెంట్ కు సైతం మూడు నెలల నుండి జీతాలు ఇవ్వడం లేదని పెండింగ్ లో ఉన్న వేతనాలను వెంటనే చెల్లించాలని అన్నారులి పార,పనిముట్లను ఇవ్వాలని,కనీస సౌకర్యలు కల్పించాలని అన్నారు.పెరిగిన ధరలకు అనుగుణంగా రోజు కూలీ 600 రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఉపాధి కూలీలకు వారం లోపల కూలి ఇవ్వాలని చట్టం లో పొందుపరిచినప్పటికి కూలీ డబ్బులు చెల్లించకపోవడం సిగ్గుచేటు అన్నారు. పెండింగ్ వేతనాలు మూలంగా కూలీలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని,తక్షణమే కూలీలకు రావాల్సిన డబ్బులను చెల్లించాలని ఆయన అన్నారు.

## జిల్లా ఎస్పీకి ధన్యవాదాలు తెలిపిన సైబర్ క్రైమ్ బాధిత రైతులు.

### - 6 గురు రైతుల దాదాపు రూ 8 లక్షల డబ్బు తిరిగి బ్యాంకు ఖాతాలలోకి డబ్బులు జమ

**ఆదిలాబాద్ మార్చ్ 24,సూర్య మేజర్ న్యూస్**

ప్రస్తుత కాలంలో సైబర్ క్రైమ్ పెరుగుతున్న వేళ ఆదిలాబాద్ జిల్లా వాసులకు జిల్లా ఎస్పీ విజ్ఞప్తి చేస్తూ ఎలాంటి సైబర్ క్రైమ్ చోటు చేసుకున్న వెంటనే 1930 టోల్ ఫ్రీ నెంబర్ కి ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజాన్ ఐపీఎస్ తెలిపారు గత




సంవత్సరం పోస్ట్ ఆఫీస్ నందు రైతుల ఖాతాలోని డబ్బులను తన సొంత ఖాతాలోకి మళ్లించిన ఒక ఉద్యోగితో మొదలైన బాధితులలో, మిగిలిపోయిన ఆరుగురికి ఈరోజు తమ డబ్బులు తిరిగి తమ ఖాతాల్లోకి వచ్చే విధంగా కృషి చేసిన నూతన జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ గారికి శాలువాతో సత్కరించి మిఠాయిలు తినిపించి ధన్యవాదాలు తెలియజేశారు. రైతుల డబ్బులు తిరిగి వచ్చేందుకు జిల్లా ఎస్పీ సైబర్ క్రైమ్ డిఎస్పి తో దేశ రాజధాని ఢిల్లీకి సంబంధిత అధికారులకు ఫోన్ ద్వారా మాట్లాడి సమస్య పరిష్కారానికి కృషి చేయడం జరిగింది. బాధితుల్లో జిల్లెల్ల మోహన్,( భీంపూర్ ), తిరిగి వచ్చిన డబ్బు లక్ష రూపాయలు నక్కల జగదీష్ (తంతోలి) గ్రామం తిరిగి వచ్చిన డబ్బులు రెండు లక్షలు నాగుబాయ్ (చించు ఘాట్) గ్రామం తిరిగి వచ్చిన డబ్బులు ఒక లక్ష 30 వేలు ఆశమ్మ (ఆర్లీ )మండలం, తిరిగి వచ్చిన డబ్బులు 86 వేల రూపాయలు జలల వెంకటి, జగదాంబ ఫెర్టిలైజర్స్ వారి డబ్బులు తిరిగి వారి ఖాతాల్లోకి జమ అయినట్లు తెలియజేశారు రైతుల డబ్బులు తిరిగి రావడానికి కృషి చేసిన జిల్లా ఎస్పీ గారికి, సైబర్ క్రైమ్ డి.ఎస్.పి హసీబుల్లా, సిబ్బంది ఏసుదాస్ తదితరులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## వడదెబ్బ తగులకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలి

### - సింగరేణి వైద్యాధికారి లోకనాథ్ రెడ్డి

**మందమర్రి, మార్చి 24, సూర్య మేజర్ న్యూస్.**

వడదెబ్బ తగులకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సింగరేణి వైద్యాధికారి లోకనాథ్ రెడ్డి సింగరేణి కార్మికులకు సూచించారు. సోమవారం ఏరియాలోని కెకె ఓసిపిలో వేసవి కాలంలో వడదెబ్బ తగలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగులు ఎండలో ఎక్కువ సమయం తిరిగ వద్దన్నారు. నీరు ఎక్కువ తీసుకోవాలని శరీరంలో నీటి శాతం తగ్గకుండా చూసుకోవాలని, నిమ్మరసం, పండ్ల రసాలు తాగాలని, ఆహారపు అలవాట్లలో మార్పులు చేసుకోవాలని సూచించారు. ఎండలో వెళ్లేటప్పుడు తలకు టోపీ లేత రంగు కాటన్ దుస్తులు ధరించాలన్నారు. వేపుడు పదార్థాలు తినవద్దని మద్యపానం మాంసం తగ్గించాలని ముఖ్యంగా గుండె సంబంధిత వ్యాధులు, బిపీ ఉన్నవారు తగు జాగ్రత్తలు వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏరియా రక్షణ అధికారి రవీందర్, కెకె ఓసిపి మేనేజర్ రామరాజు, ఏఐటీయూసీ అసిస్టెంట్ ఫిట్ కార్యదర్శి రాజేష్ కుమార్ యాదవ్, సంక్షేమ అధికారి సందీప్, అధికారులు కెకె ఓసి ఉద్యోగులు, కాంట్రాక్ట్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ భీమా కలిగి ఉండాలి : టి జి బి రీజినల్ మేనేజర్ దాముఖ ప్రభుదాస్

**జన్నారం, మార్చి 24, సూర్య మేజర్ న్యూస్ :**

ప్రతి ఒక్కరూ బీమా కలిగి ఉండాలని ఏదైనా ప్రమాదం జరిగినప్పుడు ఎంతగానో ఉపయోగపడుతుందని తెలంగాణ గ్రామీణ బ్యాంకు ఆదిలాబాద్ రీజినల్ మేనేజర్ దాముఖ ప్రభుదాస్ అన్నారు. జన్నారం మండలం దేవునిగూడెం గ్రామానికి చెందిన అజ్మీర రాంసింగ్ ప్రమాదవశాత్తు గత సెప్టెంబర్ లో మృతిచెందగా అతని భార్య రంగికి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా జనరల్ ఇన్సూరెన్స్ వారి ద్వారా వచ్చిన పది లక్షల రూపాయల చెక్కును కిష్టాపూర్ తెలంగాణ గ్రామీణ బ్యాంకు ద్వారా అందజేయడానికి సోమవారం ఏర్పాటు చేసిన సమావేశానికి దాముఖ ప్రభుదాస్ పాల్గొని అందజేశారు. గ్రామీణ బ్యాంకు ద్వారా అందిస్తున్న సేవలను ప్రభుదాస్ వివరించారు. ఈ కార్యక్రమంలో టిజిబి సీనియర్ మేనేజర్ రవికుమార్, ఎస్బిఐ జనరల్ మేనేజర్ సమీర్, ఏపీఎం బుచ్చన్న, కిస్టాపూర్ బ్యాంకు మేనేజర్ రమణ చైతన్య, గ్రామ ప్రజలు, ఐకెపి సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రపంచ క్షయ వ్యాధిపై విద్యార్థుల ర్యాలీ

**జన్నారం, మార్చి 24, సూర్య మేజర్ న్యూస్ :**

ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవం సందర్భంగా సోమవారం జన్నారం మండలం తిమ్మాపూర్, తపాలాపూర్ లో ఆరోగ్య సిబ్బందితో కలిసి ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆరోగ్య సిబ్బంది కొల్లూరు కమలాకర్, సందీప్ లు మాట్లాడుతూ టీబీ వ్యాధి ఎలా వ్యాపిస్తుంది, టీబీ వ్యాధి రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వివరించారు. ఈ ర్యాలీలో ఉపాధ్యాయులు తిరుపతి,గోపాల్, రాజారెడ్డి, శ్రీనివాస్, విద్యార్థులు పాల్గొన్నారు.

## అధికారులతో ఎమ్మెల్యే గడ్డం వినోద్ సమీక్ష సమావేశం

**బెల్లంపల్లి, మార్చి 24, సూర్య మేజర్ న్యూస్:**

బెల్లంపల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బెల్లంపల్లి ఆర్డీవో హరికృష్ణ, ఏడు మండలాల ఎంపీడీవోలు, ఎంపీఓ లు బెల్లంపల్లి మున్సిపాలిటీ అధికారులతో ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో ఎండాకాలంలో నీటి ఎద్దడి నివారణకు తగు చర్యలు తీసుకోవాలని అధికారులంతా అప్రమత్తంగా ఉండాలని, నీటి ఎద్దడి నివారణలో ఎంపీడీవోలు, ఎంపీఓలు, సెక్రెటరీ కలిసి పని చేయాలని తెలియజేయడం జరిగింది. అదేవిధంగా నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనుల మీద సమీక్ష నిర్వహించారు.

## నీల్వాయి పోలీస్ స్టేషన్ లను ఆకస్మికంగా సందర్శించిన పోలీస్ కమీషనర్

వేమనపల్లి సూర్య మేజర్ న్యూస్. రామగుండం పోలీస్ కమీషనరేట్ మంచిర్యాల జోన్ పరిధిలోణి మావోయిస్టు ప్రభావిత కోటపల్లి, నీల్వాయి పోలీస్ స్టేషన్ లను రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా ఆకస్మికంగా సోమవారంతనిఖీ చేయడం జరిగింది. పోలీస్ స్టేషన్లను పరిసరాలను పరిశీలించి పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. పోలీస్ స్టేషన్ పరిధి గ్రామాలు, సరిహద్దు ప్రాంతాల వివరాలు, గతం జరిగిన సంఘటనల,మావోయిస్టులకు సంభందించి వారి కదలికలు ఈ ప్రాంతంలో ఉన్నాయా,సానుభూతి పరులు,మిలిటెంట్స్, మావోయిస్టులకు సంభందించి వారి కదలికలు అధికారులను, సీనియర్ సిబ్బంది అడిగి తెలుసు కోవడం జరిగింది. సిబ్బంది విధుల్లో ఎల్లపుడు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సిఐ,ఎస్సైలు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ క్షయనివారణ దినోత్సవం సందర్భంగా వాంకిడిలో అవగాహనా ర్యాలీ

**వాంకిడి మార్చి 24,సూర్య మేజర్ న్యూస్**

ప్రపంచ క్షయనివారణ దినోత్సవాన్ని పురస్కరించుకుని వాంకిడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డా. వినయ్ ఉప్రే, డా. రిషిత ఆధ్వర్యంలో ఆసుపత్రి నుంచి ర్యాలీ నిర్వహించి, ప్రజలకు క్షయవ్యాధి (టిబి) గురించి అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ, రెండు వారాలకు పైగా దగ్గుతో బాధపడేవారు, దగ్గుతోపాటు తెమడా, తెమడాలో రక్తం రావడం, రాత్రిపూట చెమటలు పట్టడం, ఆకలి మందగించడం, బరువు తగ్గడం వంటి లక్షణాలు కనిపిస్తే, వెంటనే వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు.క్షయవ్యాధి నిర్ధారణ అయిన వారికి ఆరు నెలల పాటు ఉచిత మందులు అందించడంతో పాటు, నిస్తాయ్ యోజన పోషన కింద నెలకు ?1,000 వారి బ్యాంక్ ఖాతాలో జమచేయబడుతుందని వివరించారు. ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకుని, ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టాలని వైద్యులు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో విస్తరణ అధికారి రవిదాస్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

### భగత్ సింగ్ 94 వర్ధంతి
## సందర్భంగా కాగడాల ప్రదర్శన

**రామకృష్ణాపూర్, మార్చి 24, సూర్య మేజర్ న్యూస్.**
భగత్ సింగ్ రాజుగూరు సుఖ్ దేవ్ ల వర్ధంతి సందర్భంగా సీపీఐ పార్టీ పట్టణ సమితి ఆధ్వర్యంలో బీ జోన్ రాజీవ్ చౌక్ నుండి కాగడాల ప్రదర్శన నిర్వహించటం జరిగింది, ఈ సందర్భంగా సీపీఐ పార్టీ పట్టణ కార్యదర్శి మిట్ట పెల్లి శ్రీనివాస్ సహాయ కార్యదర్శి నక్క వెంకటస్వామి లు మట్లాడుతూ బ్రిటీష్ సామ్రాజ్య వదానికి వ్యతిరేకంగా బ్రిటీష్ పాలకులు దేశ ప్రజలను చిత్ర హింసలకు గురిచేస్త ఉంటే తట్టుకొని భగత్ సింగ్ నూనూగు మీసాల వయసులో విప్లం ద్వారానే స్వతంత్రం సాధించాలని గ్రామ గ్రామాన తిరుగుతూ ప్రజలను ఏకం చేసి ఎన్నో ఉద్యమాలు చెసి బ్రిటీష్ పార్లమెంటు పై బాంబు దాడి చెసి అరెస్టు అయిన తరవాత బ్రిటీష్ ప్రభుత్వం ఉరిశిక్ష విధించింది మార్చ్ 23 నాదు షాహిద్ భగత్ సింగ్ రాజ్ గురు సూక్ దేవ్ లను ఉరితీయడం జరిగింది అన్నారు నేటి యువత భగత్ సింగ్ ఆశయ సాధనకు కృషి చేయాలి అని పిలుపు ఇచ్చారు, ఈ కార్యక్రమం లో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మిట్ట పెల్లి శ్రీనివాస్, సీపీఐ జిల్లా సమితి సభ్యులు నక్క వెంకటస్వామి, వనం సత్యనారాయణ, మిట్ట పెల్లి పౌల్, కాదండి సాంబయ్య, పెర్క సంపత్, పార్టీ ప్రజా సంఘాల నాయకులు ఎగుడ మొండి, ముతుకుల రాజు, మరాపెల్లి రవి, మామిడి గోపీ, అన్నం శ్రీనివాస్, గుమస మల్లేష్, ఏనుగుల చిరంజీవి, పోతార్ల రాములు, మద్దెల శంకర్, తోకల రాజన్న, లక్ష్మణ్ రావు, బొయపోతుల కొమరయ్య, గోవర్ధన్, కొమురెల్లి, గజ్జి రమేష్, షేకీర్, ముకుందు రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

### కాగజ్నగర్ షీ టీం ఆధ్వర్యంలో
## కొత్త చట్టాలపై అవగాహన సదస్సు

**కాగజ్ నగర్,సూర్య మేజర్ న్యూస్**
కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీ డివి శ్రీనివాస్ రావు ఆదేశాల మేరకు ప్రభాకర్ రావు అడిషనల్ ఎస్పీ పర్యవేక్షణలో సోమవారం కాగజ్‌నగర్‌లో అరుణోదయా స్కూల్ విద్యాలయంలో విద్యార్థి విద్యార్థినిలకు షీటీమ్ ఆధ్వర్యంలో చట్టాలపై అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో షీటీమ్ టీం ఇంచార్జ్ ఎ ఎస్ ఐ సునీత మాట్లాడుతూ మహిళలపై హింస,ఈవ్టీజింగ్, సైబర్ క్రైమ్ లకు ఎవరైనా గురి అయినట్లయితే వెంటనే షీటీం ను సంప్రదించాలని సూచించారు. ముఖ్యంగా సామాజిక మాధ్యమాల అయినా ఫేస్బుక్, వాట్సప్, ఇన్స్టాగ్రామ్ వంటి వాటిని వినియోగంలో చాలా జాగ్రత్తగా ఉండాలని ఫోటోలు, వీడియోలు పోస్ట్ చేసే సమయంలో వ్యక్తిగత భద్రతకు సంబంధించిన గుడ్ టచ్.మరియు బ్యాడ్ టచ్ అన్ని రకాల జాగ్రత్తలు తీసుకోవాలని తెలియజేశారు. అదేవిధంగా జిల్లాలోని మహిళలకు రక్షణ కల్పించడం కోసమే షీటీం, పనిచేస్తున్నాయని, అలాగే ఏదైనా అత్యవసర సమయంలో డయల్ 100కు కాల్ చేయాలని పేర్కొన్నారు., షీ టీం నెంబర్ 87126 70565 చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్ 1098, సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ నెంబర్ 1930 సంప్రదించాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ లలిత మేడంమరియు సిబ్బంది షీ టీం సభ్యులు బి.రమదేవి, సునీత,శ్రీనివాస్ పాల్గొనడం జరిగింది.

### బండి సంజయ్ పై చట్టరీత్యా చర్యలు చేపట్టాలి
### - పోలీస్ స్టేషన్లో బీఆర్ఎస్ నాయకుల పిర్యాదు

**మందమర్రి, మార్చ్ 24, సూర్య మేజర్ న్యూస్.**
కేసీఆర్ పై నిరాధారమైన ఆరోపణలు చేసినందుకు వెంటనే బండి సంజయ్ పై చట్టరీత్య చర్యలు తీసుకోవాలని కోరుతూ బీఆర్ఎస్ పట్టణ నాయకులతో కలిసి చెన్నూరు నియోజకవర్గం ఇంచార్జ్ డాక్టర్ రాజా రమేష్ మందమర్రి పోలీస్ స్టేషన్లో పిర్యాదు చేశారు. కెసిఆర్ కు బీదర్ లో దొంగ నోట్ల ప్రింటింగ్ ప్రెస్ ఉందని అక్కడ ప్రింటింగ్ చేసిన నోట్లో ఎన్నికల్లో పంచి పెట్టారంటూ కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ చేసిన ఆరోపణలపై బీఆర్ఎస్ నాయకులు ఖండించారు. ఈ మేరకు మందమర్రి పట్టణ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు జె రవీందర్ ఆధ్వర్యంలో చెన్నూరు నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇన్చార్జి డాక్టర్ రాజా రమేష్ సోమవారం ఎస్సై రాజశేఖర్ కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా రాజా రమేష్ మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి కేసిఆర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హోం శాఖ సహాయక మంత్రి బండి సంజయ్ తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుని బేషరతుగా క్షమాపణ చెప్పాలని లేని పక్షంలో తెలంగాణ వ్యాప్తంగా ఆయన పర్యటనను అడ్డు కుంటామని హెచ్చరించారు. తెలంగాణకు కేంద్రం నుండి నిధులు తీసుకువచ్చే దమ్ములేని ఆయన తెలంగాణ రాష్ట్రం సాధించిన కేసీఆర్ పైన ఇష్టానుసారంగా మాట్లాడడం ఆయన అవివేకానికి నిదర్శనమని మండిపడ్డారు. చేతనైతే తెలంగాణకు నిధులు మంజూరు చేయించాలని, మరోసారి కేసీఆర్ పై, బీఆర్ఎస్ పార్టీ పై నోరు జారితే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మందమర్రి పట్టణ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, టీబీజీకేఎస్ నాయకులు, యూత్ విద్యార్థి సోషల్ మీడియా నాయకులు, మహిళా నాయకురాలు, వార్డు అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

### ప్రజావాణి'ని
## సద్వినియోగం చేసుకోండి
### - తహసిల్దార్ సతీష్ కుమార్

**మందమర్రి, మార్చి 24, సూర్య మేజర్ న్యూస్.**
భూ సమస్యల పరిష్కారం కోసం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని మందమర్రి మండలంలోని బాధిత రైతులు, ప్రజలు సద్వినియోగపరుచుకోవాలని తహసిల్దార్ సతీష్ కుమార్ సూచించారు. సోమవారం మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో భూతగాదాలకు సంబంధించిన పిర్యాదులు, వినతులను స్వీకరించారు. మండలంలోని క్యాతనపల్లి పరిధిలోని సర్వే నెంబర్ 348, 15 లలో



నెలకొన్న సరిహద్దు తగాదాలకు పరిష్కర మార్గం చూపాలని కోరుతూ భూ యజమానులు దరఖాస్తు అందచేశారు. ఈ సందర్భంగా మండల తహసిల్దార్ సతీష్ కుమార్ మాట్లాడుతూ ప్రజావాణి అనేది గొప్ప కార్యక్రమమని మండలంలోని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ప్రజావాణి కార్యక్రమంలో నేటి వరకు భూతగాదాలకు సంబంధించిన ఏడు దరఖాస్తులు రావడం జరిగిందని అందులో రెండు దరఖాస్తులను పరిశీలన చేసి పరిష్కరించడం జరిగిందని, మిగిలిన ఐదు దరఖాస్తులను నిర్ణీత గడువులోగా పరిశీలించి పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. మండలంలోని రైతులు, భూ యజమానుల సౌకర్యార్థం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమాన్ని మండల వాసులు సద్వినియోగం చేసుకొని తమ భూములపై ఉన్న తగాదాలను పరిష్కరించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మందమరి ఎస్సై ఎస్ రాజశేఖర్, రామకృష్ణాపూర్ ఎస్సై రాజశేఖర్ పాల్గొన్నారు.

### కాలువలో పడి మృతి చెందిన
### విద్యార్థి కుటుంబానికి ఆర్థిక సహాయం

**జన్నారం, మార్చి 24, సూర్య మేజర్ న్యూస్ :**
ఈనెల 19న కరీంనగర్ కాకతీయ కాలువలో ప్రమాదవశాత్తు పడి మృతి చెందిన జన్నారం మండలం చింతలపల్లి కి చెందిన వాసాల అరవింద్ అనే విద్యార్థి కుటుంబానికి సోమవారం కరీంనగర్ పద్మశాలి ట్రస్ట్ అధ్యక్షులు స్వర్గం మల్లేష్, ప్రధాన కార్యదర్శి అల్ల భద్రయ్య, ఆర్థిక కార్యదర్శి దూడం శ్రీనివాసులు పరామర్శించి 15 వేల నగదును అందజేశారు. ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడం తమకు వెన్నతో పెట్టిన విద్య అని అధ్యక్షులు మల్లేష్ అన్నారు. చక్కగా చదువుకొని ఉన్నత శిఖరాలకు ఎదుగుతాడని అనుకున్న తల్లిదండ్రులకు పుట్టెడు దుఃఖంలో ముంచేశాడని, చేతికి వచ్చిన కుమారుడు మృతి చెందడం బాధాకరమన్నారు. వారి వెంట జన్నారం పద్మశాలి సంఘం అధ్యక్షులు శెట్టిపల్లి కృష్ణ, ఉపాధ్యక్షులు కందుల రమేష్, భాస్కర్, రాజమౌళి, వేణు తదితరులున్నారు.

### ఇఫ్తార్ విందు లో పాల్గొన్న చెన్నూర్ ఎమ్మెల్యే గడ్డం వివేక్

**రామకృష్ణాపూర్, మార్చి 24, సూర్య మేజర్ న్యూస్.**
పవిత్ర రంజాన్ మాసాన్ని పురిష్కరించుకొని రామకృష్ణపూర్ పట్టణంలోని బిలాల్ మస్జీద్ లో ముస్లిం మైనారిటీ వెల్ఫేర్ ఈద్గా కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసినటువంటి ఇఫ్తార్ విందు లో ఎమ్మెల్యే పాల్గొని పట్టణ ప్రజలకు ముందస్తుగా రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేసి ముస్లిం సోదరులకు ఉన్నటువంటి సమస్యల పరిష్కారం కోసం రానున్న రోజులలో హామీలను నెరవేస్తానని హామీ ఇవ్వడం జరిగింది, ఈ సందర్భంగా బిలాల్ మస్జీద్ ఇమామ్ అబ్దుల్ అజీజ్ ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థన చేసి చెన్నూరు నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందే విధంగా పనిచేసే శక్తిని అల్లాహ్ ఎమ్మెల్యే డాక్టర్.వివేక్ వెంకటస్వామికి ప్రసాదించాలని ప్రార్థించడం జరిగింది, ఈ కార్యక్రమం లో ముస్లిం మైనర్ వెల్ఫేర్ కమిటీ అధ్యక్షులు అబ్దుల్ అజీజ్, పట్టణ మైనార్టీ సెల్ అధ్యక్షులు అఫ్జల్ లాడెన్, గౌరవ అధ్యక్షులు డాక్టర్ ఎండి సలీం, జామ మస్జీద్ సదర్ షఫీ, బిలాల్ మస్జీద్ సదర్ ఆరీఫ్ రామకృష్ణాపూర్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పల్లె రాజు, టిపిసిసి సెక్రెటరీ,రఘునాథ్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు గాండ్ల. సమ్మయ్య, శ్రీనివాస్ ముస్లిం సోదరులు సర్వర్, గౌస్,ఖాజా షరీఫ్, ఖాజా, తహర్,తాజ్, అన్వర్ ఇస్మాయిల్ ముస్లిం సోదరులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### పది రోజుల ముందుగానే వార్షిక బొగ్గు ఉత్పత్తి లక్ష్యాన్ని
### సాధించిన కేకే 5 గని
### ఏరియా జనరల్ మేనేజర్ జి దేవేందర్

**మందమర్రి, మార్చ్ 24, సూర్య మేజర్ న్యూస్.**
2024-25 వార్షిక సంవత్సరానికి కేటాయించిన వార్షిక బొగ్గు ఉత్పత్తి లక్ష్యాన్ని 10 రోజుల ముందుగానే కేకే 5 గని అధిగమించిందని ఏరియా జనరల్ మేనేజర్ జి దేవేందర్ తెలిపారు. ఈ సందర్భంగా సోమవారం మందమర్రి ఏరియాలోని కేకే 5 గనిలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఏరియా జనరల్ మేనేజర్ జి దేవేందర్ పాల్గొని మాట్లాడుతూ ఏరియాలోని కేకే 5 గనికి వార్షిక సంవత్సరానికి కేటాయించిన వార్షిక బొగ్గు ఉత్పత్తి లక్ష్యాన్ని 10 రోజుల ముందుగానే బొగ్గు ఉత్పత్తి లక్ష్యాన్ని సాధించినందుకు హర్షం వ్యక్తం చేస్తూ అందుకు కృషి చేసిన ప్రతి ఒక్క ఉద్యోగిని, సూపర్వైజర్లను, అధికారులను అభినందించారు. ప్రతి సంవత్సరం భవిష్యత్తులోను మందమర్రి ఏరియాలో మరెన్నో రికార్డులు సాధించేందుకు ప్రతి ఒక్కరూ కృషిచేయాలని, సంస్థ నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్య సాధించినందుకు గాను అధికారులకు, సూపర్వైజర్లకు, అధికారుల సంఘానికి, యూనియన్ నాయకులకు, ఉద్యోగులకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కేకే 5 గని ఇంచార్జి మేనేజర్ చీకటి రమేష్, ఏఐటీయూసీ ఏరియా బ్రాంచ్ కార్యదర్శి శైలేంద్ర సత్యనారాయణ, కేకే 5 గని పిట్ కార్యదర్శి గాండ్ల సంపత్, ఇతర ప్రతినిధులు, వెల్ఫేర్ అధికారులు ఎం కార్తీక్, ఏ రవళి తదితరులు పాల్గొన్నారు.

### బీసీ గురుకుల డిగ్రీ కళాశాల ను జిల్లాకు తీసుకురావాలి

**మంచిర్యాల టౌన్, మార్చ్ 24,సూర్య మేజర్ న్యూస్ :**
బి సీ మహాత్మ జ్యోతి రావు పూలే గురుకుల డిగ్రీ కళాశాల జిల్లాకి తీసుకురావాలని సోమవారం పి డి ఎస్ యూ నాయకులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా పి డి ఎస్ యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అల్లూరి విజయ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం 33 జిల్లాలకు మహాత్మ జ్యోతి రావు పూలే బీసీ గురుకులాల డిగ్రీ కళాశాలలో మంజూరు చేయడం జరిగిందని అన్నారు.మంచిర్యాల జిల్లాకు కేటాయించిన మహాత్మ జ్యోతి రావు పూలే బీసీ గురుకుల కళాశాలను చిన్న చిన్న సౌకర్యాల లోపాలను చూపుతూ నిర్మల్ జిల్లాలో కలపడం విచారకరం అని అన్నారు. స్థానికంగా ఉండి డిగ్రీ చేయాలనుకునే విద్యార్థులకుగురుకుల కళాశాల నిర్మల్ కి వెళ్లిపోవడం తీరని లోటు అని అన్నారు. విద్యార్థులు అంత దూరం వెళ్లి చదువుకోలేక చదువుకు దూరం అవుతారు అని అన్నారు.కావున నిర్మల్ జిల్లాకి వెళ్లిపోయిన గురుకుల డిగ్రీ కళాశాలను మంచిర్యాల జిల్లా కి తీసుకురావాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో జిల్లావ్యాప్తంగా ఉధృతంగా నిరసన చేపడతామన్నారు.ఈ విషయంపై స్థానిక ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు కు వినతి పత్రం ఇస్తున్నామని అన్నారు.

### సీసీ రోడ్డు పనులు ప్రారంభించిన డీసీసీ అధ్యక్షులు

**సారంగాపూర్, మార్చి 24, సూర్య మేజర్ న్యూస్**
గ్రామాల్లో మౌలిక సదుపాయాలు కల్పించి సమగ్ర అభివృద్ధే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందని డీసీసీ అధ్యక్షులు కూచాడి శ్రీహరి రావు అన్నారు జాం గ్రామంలో రూ. 10 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు సోమవారం భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు. రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాగానే రైతులకు రుణమాఫీతో పాటు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాన్ని, 55000 ఉద్యోగాలు ఇచ్చిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వానిదని ,గ్రామాల్లో సీసీ రోడ్లు, ఇతర అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిందన్నారు. అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు. అనంతరం శ్రీ మహాలక్ష్మి అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి నియోజకవర్గ ప్రజలు సుభిక్షంగా ఉండాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు బొల్లోజీ నర్సయ్య వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అబ్దుల్ హాది కాంగ్రెస్ పార్టీ నాయకులు నారాయణ రెడ్డి నవీన్ రెడ్డి రాజు రాములు వడ్డేపల్లి రాజు పవన్ మహేందర్ లింగారెడ్డి పోతారెడ్డి ,భోజనం తదితరులు పాల్గొన్నారు.

### మొబైల్ ఫోన్ లను పోగొట్టుకున్న బాధితులకు అందజేత
### - ఎస్ఐ ఎస్ రాజశేఖర్

**మందమర్రి, మార్చ్ 24, సూర్య మేజర్ న్యూస్.**
పోగొట్టుకున్న నాలుగు మొబైల్ ఫోన్ లను సాంకేతిక పరిజ్ఞానం (సిఈఐఆర్ పోర్టల్) ద్వారా వాటి జాడ తెలుసుకుని స్వాధీన పరచుకున్న మొబైల్స్ లను పట్టణ పోలీస్ స్టేషన్ లో సోమవారం పట్టణ ఎస్ఐ ఎస్ రాజశేఖర్ బాధితులకు అందజేశారు. ఈ సందర్భంగా పట్టణ ఎస్ఐ ఎస్ రాజశేఖర్ మాట్లాడుతూ గత ఆరు నెలల క్రితం నుండి వివిధ సందర్భాలలో పలువురు బాధితులు తమ మొబైల్ ఫోన్లు పోగొట్టుకోగా, బాధితులు సీఈఐఆర్ పోర్టల్ ఫిర్యాదు నమోదు చేయగా, సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి పోగొట్టుకున్న నాలుగు మొబైల్ ఫోన్ లను వెతికి, పట్టుకొని, బాధితులకు అందజేయడం జరిగిందన్నారు. ఎవరైనా వారి మొబైల్ ఫోన్ పోగొట్టుకున్న, దొంగతనానికి గురైనా 24 గంటల లోపు ఫోన్ వివరాలు సిఈఐఆర్ పోర్టల్ లో ఫిర్యాదు నమోదు చేసుకోగలరని, దీంతో మొబైల్ ఫోన్ తిరిగి పొందే అవకాశం ఉందని తెలిపారు. ఇప్పటివరకు పోలీస్ స్టేషన్ పరిధిలో సుమారు 150 పోయిన మొబైల్ ఫోన్లను బాధితులకు అప్పగించినట్లు తెలిపారు.ఈ సందర్భంగా పోయిన మొబైల్ ఫోన్లను వెతికి పట్టడంలో ముఖ్య పాత్ర పోషించిన పట్టణ పోలీస్ స్టేషన్ టెక్ టీం కానిస్టేబుల్ శ్రీనివాస్ ను ఎస్ఐ అభినందించారు. ఈ సందర్భంగా బాధితులు పట్టణ ఎస్ఐ కి, పోలీస్ సిబ్బందికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.